# 3

## మూల వాక్యము: మత్తయి 28:18

# ప్రభువు రాత్రి భోజనవు అధికారము

క్రైస్తవులు ప్రతి ఆదివారమున ప్రభువు రాత్రి భోజనమును ఆచరించుటకు ఏ అధికారము కలదు? ఈ ప్రభువు రాత్రి భోజనపు ఆచారము మనుష్యుల ఆజ్ఞా? లేదా దేవుని నుండి ఆజ్ఞాపించబడినదా?

### ఏలుచున్న మన రాజు, యేసు

క్రైస్తవ యుగంలో, పరలోకమందును భూమి మీదను యేసు సర్వాధికారము కల్గియున్నాడు (మత్తయి 28:18). దేవుని సింహాసనపు కుడిప్రక్కన యేసు హెచ్చింపబడినప్పుడు సమస్తమును ఆయనకు లోబరచెను. మనము యిలా చదువుతాము,

> ... ఆయన [దేవుడు] ఆ బలాతిశయముచేత [క్రీస్తును] మృతులలోనుండి లేపి, సమస్తమైన ఆధిపత్యముకంటెను అధికారముకంటెను శక్తికంటెను ప్రభుత్వముకంటెను, ఈ యుగమునందుమాత్రమే గాక రాబోవు యుగమునందును పేరుపొందిన ప్రతి నామముకంటెను, ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయనను తన కుడిపార్శ్వమున కూర్చుండబెట్టుకొనియున్నాడు. మరియు సమస్తమును ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది (ఎఫెసీయులకు 1:20–23).

యేసు మానవ జాతిని ఏలుటకు సంబంధించిన ఆరోహణము మరియు ఘనతను 500 సంవత్సరములు ముందుగా ప్రవచించిన దానియేలు ప్రవచనమును నెరవేర్చెను (దానియేలు 7:13, 14).

యేసు ఆరోహణుడైనప్పుడు, ఆయన దావీదు సింహాసనముపై ఏలుబడి ప్రారంభించెను, అది ఇప్పుడు ఆయన సింహాసనము. ప్రవక్తగా, యాజకుడిగా మరియు రాజుగా ఆయన పనియైయున్నది. యేసు యాజకుడై సింహాసనముపై ఉంటాడని, అది, ఒకేసారి యాజకుడుగా, మరియు రాజుగా[1] ఉంటాడని జెకర్యా ప్రవచించాడు (జెకర్యా 6:13). ఆయన భూమిమీద యాజకుడైయుండడు (హెబ్రీయులకు 8:4); ఆయన రాజుగా మరియు యాజకుడుగా భూమిమీద కాదు, పరలోకంలో ఏలుతుంటాడు. ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున[2] ఉండి ఏలుబడి చేస్తున్నాడు. ఆయన అధికారులకు, అధికారములకు పైగా ఉన్నాడు, ఎందుకనగా సమస్తము ఆయన పాదములక్రింద ఉంచబడెను (1 కొరింథీయులకు 15:27).

### యేసు, క్రైస్తవ్యమునకు కారకుడు మరియు స్థాపకుడు

రక్షణ మొదట క్రీస్తుచే బోధించబడెను (హెబ్రీయులకు 2:3). క్రైస్తవ విశ్వాసమునకు

మరియు ఆచరణలకు ఆయనే కారకుడు (హెబ్రీయులకు 2:10బి; 12:2). ఆయన ఒక పద్ధతిని బోధించినట్టయితే అది ఆచరించబడవలెను; కాని అలా బోధించనివి ఆచరింపకూడదు. ఆయన తండ్రినుండి (యోహాను 12:49, 50) పొందిన ఆజ్ఞలను ఆయన నోటితో వాటిని అపొస్తలులకు ఇచ్చియున్నాడు (యోహాను 17:8, 14) మరియు తర్వాత, ఆయన పరమునకు ఆరోహణుడైన తర్వాత పరిశుద్ధాత్మద్వార వాటిని ఇచ్చాడు (యోహాను 14:26; 16:7-14).

క్రొత్త నిబంధనలో అపొస్తలులు మరియు ప్రవక్తల వ్రాతలలో ఉన్న యేసు ఆజ్ఞలు దేవుని వాక్యమైయున్నది. దేవుడు ఈ చివరి దినములలో యేసు ద్వార మనతో మాట్లాడెను (హెబ్రీయులకు 1:1, 2) మనము ఆయన మాటలను వినవలెను, ఎవరు ఆయన మాట వినరో వారు ప్రజలలోనుండి కొట్టివేయబడుదురు.

యేసు ఆయన సంఘమునుకు స్థాపకుడు మరియు ఆయనే పునాది. ఆ పునాది మీదనే సంఘము కట్టబడెను (ఎఫెసీయులకు 5:24). ఆ సంఘము ఒకే "శిరస్సైన" (కొలస్సయులకు 1:18) మరియు "ధర్మము" (యాకోబు 4:12). విధించువాడైన ఆయనకు లోబడియుండాలి. ఆయన ద్వారా మానవులందరు తీర్పుపొందుతారు (యోహాను 5:22; 2 కొరింథీయులకు 5:10; అపొస్తలుల కార్యములు 17:31).

## యేసు మన బోధకు మూలము

యేసుకు విధేయులమగుటకు మరియు ఆయన అధికారమునకు లోబడుటకు కొన్ని సూత్రాలు అన్వయమవుతాయి. వీటిని గౌరవించనప్పుడు, ఆయన ఎవరో మరియు ఆయన ఏమైయున్నాడో అలా ఆయన గౌరవింపబడడు.

(1) ఆయన అనుచరులందరు ఆయన ఆజ్ఞలన్నిటిని ఆచరించాలి మరియు వ్రాయబడిన వాటిని అతిక్రమింప కూడదు (మత్తయి 28:20; 1 కొరింథీయులకు 4:6; 2 యోహాను 9; యాకోబు 1:22 చూడు).

(2) జీవము మరియు భక్తికి సంబంధించిన సర్వసత్యమును పరిశుద్ధాత్మద్వారా ఆయన బయలుపరచెను (యోహాను 16:13; 2 పేతురు 1:3).

(3) ఆయన జ్ఞానము మరియు బలము వలన పరిశుద్ధాత్మ ద్వారా అర్థమయ్యే మాటలతో సత్యమును బయలుపరచెను (1 కొరింథీయులకు 2:12, 13; 2 కొరింథీయులకు 1:13; ఎఫెసీయులకు 3:3-5).

(4) ఆయన ఖచ్చితముగా ఏమి తెలియజేయాలని కోరెనో దానిని తెలియజేసెను. దానిని మార్చకూడదు లేదా త్రిప్పకూడదు (2 కొరింథీయులకు 4:2; 2 పేతురు 3:16, 17).

(5) వేరొక విధముగా బోధించేవారు శిక్షింపబడుతారు (గలతీయులకు 1:8, 9) మరియు నశించెదరు (అపొస్తలుల కార్యములు 3:22, 23). ఆయన బోధకు ఎవరు ఏదియు కలుపకూడదు లేదా దానినుండి తీసివేయకూడదు.

(6) ఆయన బోధను మానవ వాక్యముగా చూడక, దేవుని వాక్యమువలె చూడాలి (1 థెస్సలొనీకయులు 2:13).

(7) బయలుపరచబడిన లేఖనములు బోధ అంతటికి మూలము, ఎందుకనగా, అది దేవుని ప్రజలను సిద్ధపరచి సన్నాహముచేయుటకు కావలిసినంత దానిలో ఉన్నది (యోహాను

16:13; 2 తిమోతి 3:16, 17).

(8) ఆయన సర్వసత్యమును తెలియపరచినందున, అది ఖచ్చితము మరియు సంపూర్ణము (యాకోబు 1:25). ఒకసారి దేవుడు పలికిన తర్వాత ఆయన ఏమీ కలుపడు.

ఆయన అపొస్తలులకు బోధించిన దానిపై (మత్తయి 26:26–28; మార్కు 14:22–24; లూకా 22:17–20) మరియు పౌలుకు బయలుపరచిన (1 కొరింథీయులకు 10:16–21; 11:23–34) దానిపై ప్రభువు రాత్రి భోజనము యొక్క అధికారము ఆధారపడియుంది. ప్రభువు రాత్రి భోజనమును యేసు స్థాపించినప్పుడు పౌలు యేసుతో లేనందున, పౌలు ఆయన ఉపదేశమును ఇతరులనుండి పొందాడని కొందరు పండితులు తలంచారు. అయినప్పటికి, పరిశుద్ధాత్మ ద్వారా ఇతర దైవావేశము పొందిన వారివలె పౌలుకు యేసు బోధించెననునది బహు నమ్మదగిన తుది నిశ్చయము (ఎఫెసీయులకు 3:3–5). Leon Morris సరియైన విధానములో పరిశీలించాడు, "పౌలుకు ప్రత్యక్షముగా బయలుపరచెనని తెలియజేయు చాలా రిఫరెన్స్‌లు ఉన్నాయని [అపొస్తలుల కార్యములు 18:9, 10; 22:18; 23:11; 27:23–25; గలతీయులకు 1:12; 2:2; 2 కొరింథీయులకు 12:7]. ఇది అలాంటి మరొక విషయముగా అనిపిస్తున్నది."[3]

## సారాంశము

క్రైస్తవ యుగంలో, యేసు పరలోకమందును భూమిమీదను సర్వాధికారము పొందియున్నాడు (మత్తయి 28:18). ఆయన వాక్యము అన్ని విషయములలో నిశ్చయము. ఆయన మాట విని ఆయనకు లోబడు వారు బండమీద కట్టిన ఇంటిని పోలిన వారై పరీక్ష సమయములో స్థిరముగా నిలబడుతారు. ఆయన మాటకు విధేయత చూపనివారు ఇసుకమీద కట్టిన ఇంటిని పోలినవారై తుఫాను వచ్చినప్పుడు పడిపోవు ఇంటివలె ఉంటారు (మత్తయి 7:24–27).

---

సూచనలు

[1]ప్రవక్తగా, యాజకుడుగా, రాజుగా యేసు పాత్ర కొరకు అపొస్తలుల కార్యములు 3:22, 23; హెబ్రీయులకు 3:1; 4:14; 6:20; 8:1; యెషయా 9:6, 7; లూకా 1:32, 33; యోహాను 18:37; 1 తిమోతి 6:13–16; ప్రకటన 3:21; 17:14; 19:16 చూడు. [2]చూడు అపొస్తలుల కార్యముల 2:33; 5:31; రోమీయులకు 8:34; కొలొస్సయులకు 3:1; హెబ్రీయులకు 1:3; 8:1; 12:2; 1 పేతురు 3:22. [3]Leon Morris, *The First Epistle of Paul to the Corinthians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co.,1958), 159.